మాల సంక్షేమ సంఘం పట్టణ కార్యవర్గం

ఎదులాపురం, సెప్టెంబర్ 20: ఆదిలాబాద్‌లోని పీఆర్టీయూ భవన్‌లో ఎన్నికల అధికారి సుభాష్ నేతృత్వంలో మాల సంక్షేమ సంఘం పట్టణ కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ గౌరవాధ్యక్షుడిగా ప్రభుదాస్, అధ్యక్షుడిగా దువ్వాస దేవేందర్, ప్రధాన కార్యదర్శిగా ప్రదీప్ కుమార్, కోశాధికారిగా నల్ల రవీందర్, సభ్యులను ఎన్నుకున్నారు. తనపై నమ్మకంతో బాధ్యతలు ఇచ్చిన సభ్యులకు నూతన అధ్యక్షుడు దేవేందర్ కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధికి తమవంతుగా కృషి చేస్తామని పేర్కొన్నారు.

విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

ఇచ్చోడ, సెప్టెంబర్ 20 : విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని జడ్పీ సీఈవో జితేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం జామిడి అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల బరువు, ఎత్తు వివరాలను ప్రతి నెలా నమోదు చేయాలన్నారు. గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో లక్ష్మణ్, అంగన్‌వాడీ టీచర్ ఉన్నారు.

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

ఉట్నూర్/ఇంద్రవెల్లి, సెప్టెంబర్ 20 : ఉట్నూర్, ఇంద్రవెల్లి మండల పరిషత్ కార్యాలయాల్లో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ శుక్రవారం లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర బంద్ విజయవంతం చేయాలి

ఎదులాపురం, సెప్టెంబర్ 20 : జైనూర్ ఘటనకు నిరసనగా ఈ నెల 21వ తేదీన ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్ర వ్యాప్త బంద్‌ను విజయవంతం చేయాలని నాయకుడు రాజు పటేల్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆదిలాబాద్ రూరల్ మండం చించుఘాట్‌లో ముఖ్య నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జంగబాబు అశోక్ కుమార్ కిరణ్ పాల్గొన్నారు.

బోథ్, సెప్టెంబర్ 20 : సొనాలలో శనివారం బంద్ పాటించాలని ఆదివాసీ సంఘాల నాయకులు కోరారు. శుక్రవారం గ్రామంలో తిరిగి వ్యాపారులు బంద్‌కు సహకరించాలని కోరారు.

కడెం, సెప్టెంబర్ 20 : జైనూర్ ఘటనకు నిరసనగా శనివారం రాష్ట్ర వ్యాప్తంగా బంద్‌కు పిలుపునిచ్చినట్లు ఆదివాసీ జేఏసీ ఉమ్మడి జిల్లా వైస్ చైర్మన్ ఆత్రం రవీందర్, మహిళా నాయకురాలు పెందూర్ ప్రియాంక తెలిపారు. శుక్రవారం కడెంలో సంఘం నాయకులతో కలిసి వారు ఆందోళన చేపట్టారు. కార్యక్రమంలో ఆదివాసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

నిర్మల్ అర్బన్, సెప్టెంబర్ 20 : హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో అక్టోబర్ 5, 6వ తేదీల్లో నిర్వహించనున్న ఓపెన్ తెలంగాణ బాక్సింగ్ జూనియర్, సబ్ జూనియర్ పోటీలకు నిర్మల్ అర్బన్ కేజీబీవీకి చెందిన అనన్య, వనజ, అక్షయ, వైష్ణవి ఎంపికయ్యారని పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సూజాత, పీఈటీ సుమలత తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులను ఉపాధ్యాయులు అభినందించారు.

సమస్యల పరిష్కారానికి కృషి

బేల, సెప్టెంబర్ 20: దుబ్బగూడ గ్రామంలోని సమస్యలను జిల్లా మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని యువజన కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపేశ్ రెడ్డి అన్నారు. శుక్రవారం గ్రామస్తులను ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. వాటిని పరిష్కరిస్తామని వారికి భరోసా కల్పించారు. ఆయన వెంట ప్రమోద్ రెడ్డి, మాజీ సర్పంచ్ టేకం రాజు, గ్రామస్తులు ఆత్రం సోనేరావ్, కొడప లంకు, మడావి జంగు, కుమ్ర రాజు, లక్ష్మణ్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331771-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

నిర్మల్: 91827 77671, 91827 77677

గణనాథుడికి ఘన వీడ్కోలు

బోథ్: నిమజ్జనానికి తరలుతున్న గణనాథులు

బోథ్, సెప్టెంబర్ 20 : బోథ్‌లో గణేశ్ నిమజ్జనాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వివిధ మండపాల వారు విగ్రహాలను ట్రాక్టర్లలో ఉంచి విద్యుత్ దీపాలతో అలంకరించారు. డీజే సౌండ్ సిస్టమ్ నడుమ నృత్యం చేశారు. భగత్‌సింగ్ చౌక్, పాత అంగడి బజార్, గాంధీ చౌక్, మర్లపెల్లి రోడ్డు మీదుగా శోభాయాత్ర చేపట్టారు. అనంతరం కరత్వాడ ప్రాజెక్టుతో పాటు పెద్ద వాగులో విగ్రహాలను నిమజ్జనం చేశారు. బోథ్ సీఐ రమేశ్ ఆధ్వర్యంలో ఎస్ఐ ప్రవీణ్ కుమార్ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పలు చోట్ల పికెటింగ్ ఏర్పాటు చేశారు.

దిలావర్‌పూర్, సెప్టెంబర్ 20 : 13 రోజుల పాటు పూజలందుకున్న గణనాథులు శుక్రవారం నిమజ్జనానికి తరలినాయి. మండలంలోని న్యూలోలం, కాల్వ, దిలావర్‌పూర్ గ్రామాల్లో యువజన సంఘాల ఆధ్వర్యంలో గణేశ్ నిమజ్జన శోభాయాత్ర వైభవంగా కొనసాగింది. శోభాయాత్రలో యువకులు నృత్యాలు, మహిళల కోలాటం చూపరులను ఆకట్టుకున్నాయి. కాల్వ గ్రామంలో నిర్వహించిన శోభాయాత్రను దిలావర్‌పూర్ ఎస్ఐ రాజేశ్వర్‌గౌడ్ ప్రారంభించారు. దిలావర్‌పూర్ పోలీసుల ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించినారు. కార్యక్రమంలో దిలావర్‌పూర్ మాజీ సర్పంచ్ విరేశ్‌కుమార్, ఎంపీవో గోవర్ధన్, ఈవో చంద్రశేఖర్, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, యువజన సంఘాల సభ్యుల పాల్గొన్నారు.

అక్రమంగా నడుపుతున్న మైనింగ్‌ను రద్దు చేయాలి

ఇచ్చోడ, సెప్టెంబర్ 20 : ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా 11 స్టోన్ క్రషర్ 16 క్వారీలు నడుస్తున్నట్లు నివేదికలో అధికారులు చెబుతున్న వీటికి సరైన అనుమతులు, పత్రాలు లేకుండా పొల్యూషన్, సీఈ, సీఈఎఫ్, సిప్ లాంటి ఎటువంటి గైడ్‌లెన్స్ లేకుండా ఇష్టారాజ్యంగా నడుపుతూ సహజ వనరులను నాశనం చేస్తున్నారని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అరెల్లి మల్లేశ్ మాదిగ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మాఫీయా ముఠా లాగా నడుపుతున్న యజమాన్యాలపై మైనింగ్ శాఖాధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారన్నారు. ఈ నెల 16వ తేదీన పిప్పిరి శ్రీ కృష్ణ క్రషర్ యజమాన్యం నిర్లక్ష్యం వల్ల ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన కూలీ పని చేసుకునే వారు 12 ఏళ్ల బిడ్డ మృతి చెందారన్నారు. అలాగే తలమడుగులోని తిరుమల కన్ట్రక్షన్స్ వారి నిర్లక్ష్య వల్ల అక్కడ పని చేస్తున్న మహేందర్ మృతి చెందాడన్నారు. సహజ వనరులను కాపాడుకునేందుకు ఎంతటి పోరాడానికైనా సిద్ధమని హెచ్చరించారు. సమావేశంలో ఎమ్మెస్పీ రాష్ట్ర నాయకులు సుభాష్ మాదిగ, సిరిసిల్ల భూమయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి జన్నారపు సాయి, మండలాధ్యక్షుడు చిట్టి రవి, పట్టణాధ్యక్షులు చందు, సుంకె అనిల్, సాయి, నరేశ్ పాల్గొన్నారు.

భవిష్యత్‌లో ఎంచుకునే రంగానికి పోటీ పడాలి

ఎదులాపురం, సెప్టెంబర్ 20 : కళాశాలలో విద్యార్థులు డిగ్రీ తర్వాత తమ భవిష్యత్‌లో ఎంచుకోదగిన రంగానికి పోటీ పడాలని వ్యవసాయ కళాశాల అసోసియేటీవ్ డాక్టర్ శ్రీధర్‌హన్ అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్‌లోని వ్యవసాయ కళాశాలలో విద్యార్థులకు వివిధ పోటీ పరీక్షల గురించి వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ వివిధ పోటీ పరీక్షలకు సమాయత్తం కావడానికి కావాల్సిన సలహాలు సూచనలు చేశారు. వివిధ రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు బీసీ స్టడీ సర్కిల్లో పలు రకాల కోచింగ్‌లు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఎం సురేశ్, ప్రొఫెసర్లు డాక్టర్ రాజేశ్వరి, డాక్టర్ కే భాను రేఖ, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అనిత, కళాశాల విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించాలి

కడెం, సెప్టెంబర్ 20 : చిన్నారులకు పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించాలని డీఆర్డీవో విజయలక్ష్మి సూచించారు. శుక్రవారం ధర్మాజీపేట గ్రామంలో ఐసీడీఎస్ అంగన్‌వాడీ కేంద్రంలో 'పోషక పాత్ర' 'మన వంట– అంగన్‌వాడీ ఇంట కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీవో జయదేవ్, అంగన్‌వాడీ, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

నర్సాపూర్(జీ): నిల్వ నీటిని పారబోయిస్తున్న అధికారులు

నర్సాపూర్(జీ), సెప్టెంబర్ 20 : దోమలు వ్యాప్తి చెంది రోగాల బారిన పడకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని డీఎల్పీవో రమేశ్ సూచించారు. శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా నర్సాపూర్(జీ)లో ఆయన పర్యటించారు. ఇంటింటికీ తిరిగి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కాలువలో పేరుకుపోయిన చెత్తను సిబ్బందితో శుభ్రం చేయించారు. అనంతరం నందన్ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని, పాఠశాలను సందర్శించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో తిరుపతి రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు వీణారెడ్డి, వెంకటేశ్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

కుంటాల, సెప్టెంబర్ 20: మండల కేంద్రంలో ఎంపీవో రహీం పారిశుధ్యంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏపీవో నవీన్, కార్యదర్శి రాజబాపు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ముథోల్, సెప్టెంబర్ 20: ముథోల్ మండలం ముద్గల్, తరోడా గ్రామాల్లోని వార్డుల్లో పంచాయతీ కార్యదర్శులు ఆనంద్ రావు, భాస్కర్ గౌడ్ పర్యటించారు. నిరుపయోగ వస్తువుల్లో, టైర్లు, పాత కుండీల్లో నిల్వ నీటిని సిబ్బందితో పారబోయించారు. ఇంటి పరిసరాల్లో మురుగు గుంతలు లేకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో వీవోఏలు ఉమేశ్, ప్రశాంత్, అంగన్‌వాడీ టీచర్లు స్వరూప, అర్షియా, తబస్సుమ్, కారోబార్ గణపతి, అలంఖాన్, పంచాయతీ సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

దవాఖాన ఆవరణలో పారిశుధ్య పనులు

నార్నూర్, సెప్టెంబర్ 20: కలెక్టర్ ఆదేశాలతో మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో పారిశుధ్య పనులు చేపట్టామని మండల పంచాయతీ అధికారి స్వప్న శీల అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ప్రభుత్వ దవాఖాన మైదానంలో పిచ్చిమొక్కలు, చెత్తాచెదారంతో తొలగింపుతో పాటు ఏపుగా పెరిగిన చెట్ల మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దవాఖానకు వచ్చే రోగులకు ఇబ్బంది కలుగకుండా పారిశుధ్య పనులు చేపట్టామన్నారు. ఇక్కడ వైద్యాధికారి రాంబాబు, పంచాయతీ కార్యదర్శి మోతీరాం, కార్మికులు ఉన్నారు.

పరిసరాల శుభ్రతను పాటిస్తే ఆరోగ్యం

ఎదులాపురం, సెప్టెంబర్ 20 : ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటిస్తే ఆరోగ్యంగా ఉంటారని ఆదిలాబాద్ మున్సిపల్ కమిషనర్ ఎండీ ఖమర్ అహ్మద్ పేర్కొన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని రవీంద్రనగర్‌లో పారిశుధ్య పనులను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు మున్సిపల్ వాహనంలో మాత్రమే చెత్త వేయాలని సూచించారు. ఆయన వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేందర్, సిబ్బంది ఉన్నారు.

ఢిల్లీలో మేథోమథనం సదస్సుకు ఉపాధి కూలీ, ఫీల్డ్ అసిస్టెంట్ ఎంపిక

చౌహాన్ మహేశ్

బానావత్ వినాయక్

పెంబి, సెప్టెంబర్ 20: ఢిల్లీలో ఈ నెల 24వ తేదీన నిర్వహించనున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం మేథోమథనం సదస్సుకు నిర్మల్ జిల్లా పెంబి మండలం వెంకపోచంపాడ్ గ్రామ పంచాయతీకి చెందిన ఉపాధి కూలీ చౌహాన్ మహేష్, ఇటిక్యాల గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ బానావత్ వినాయక్ ఎంపికయ్యారు. వీరికి శుక్రవారం రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ నుంచి లేఖలు అందాయి.

ఖానాపూర్ ఎస్ఐగా రాహుల్ గైక్వాడ్

ఖానాపూర్ టౌన్, సెప్టెంబర్ 20 : ఖానాపూర్ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం నూతన ఎస్ఐగా రాహుల్ గైక్వాడ్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన ఎస్ఐ లింబాద్రి నిర్మల్ రూరల్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ కాగా, దస్తురాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా పని చేసిన రాహుల్ గైక్వాడ్ బదిలీపై ఖానాపూర్‌కు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు.

హిందీ భాష సేవలో పండితుల కృషి ఎనలేనిది

మాట్లాడుతున్న ఎంపీ నగేశ్

ఎదులాపురం, సెప్టెంబర్ 20 : హిందీ భాష సేవలో ఉపాధ్యాయులు చేస్తున్న కృషి ఎనలేదని ఎంపీ నగేశ్ అన్నారు. ఆదిలాబాద్‌లోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో హిందీ భాషా సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన హిందీ దివస్ వేడుకల ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. హిందీ భాషాభివృద్ధికి సేవలందించిన స్వర్గీయ గుజరాతి శివరాం, ప్రకాశ్‌గౌడ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి జ్యోతి ప్రతిమలం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ త్వరలోనే హిందీ భవన్ కోసం ఒక భవనాన్ని కలెక్టర్‌తో మాట్లాడి కేటాయిస్తామని హామీ ఇచ్చారు. నూతనంగా ఉద్యోగోన్నతి పొందిన 100 మంది హిందీ ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో డీఎస్పీ జీవన్ రెడ్డి, డీఈవో టీ ప్రణీత, ప్రముఖ వక్తలు జమీ ప్రసాద్, మధు బావల్కర్, బజరంగ్లాల్ అంగర్వాల్, హిందీ ఉత్సవ సమితి అధ్యక్షుడు ప్రమోద్ ఖత్రి, సుహాసిని రెడ్డి, ప్రఫుల్ వజే, హిందీ భాషా సేవా సమితి జిల్లా అధ్యక్షుడు సుకుమార్, సాహితీ వేత్త ప్రసాద్‌రావ్ జామి, ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ ద్రోణాలే, కార్యవర్గ సభ్యులు, సాహితీ వేత్తలు పాల్గొన్నారు.

నార్నూర్, సెప్టెంబర్ 20 : నార్నూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హిందీ దినోత్సవాన్ని నిర్వహించారు. అధ్యాపకులు, విద్యార్థులు హిందీ అధ్యాపకుడు బాలాజీకాంబ్లేను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో అధ్యాపకులు నరేశ్, ఉదయ్‌కుమార్, వెంకటరమణ, సుజాత, సిబ్బంది గజానంద్, కృష్ణవేణి, రుక్మిణి, విద్యార్థులు పాల్గొన్నారు.

బేల తహసీల్దార్‌గా రఘునాథ్‌రావ్

బేల, సెప్టెంబర్ 20: బేల తహసీల్దార్‌గా కొత్వాక రఘునాథ్‌రావ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు కార్యాలయ సిబ్బంది పుష్ప గుచ్ఛం అందజేసి పరిచయం చేసుకుని స్వాగతం పలికారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సిడాం వామన్‌రావ్, ఆర్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

కడెం, సెప్టెంబర్ 20: మాసాయిపేట గ్రామంలో శుక్రవారం పోలీసులు గుడుంబా స్థావరాలపై దాడులు చేశారు. ఈ దాడుల్లో ధర్మాసు లక్ష్మి, బంగారి బుచ్చన్న, బండారి బాలయ్య ఇంటి వెనకాల భూమిలో పాతిపెట్టిన 500 లీటర్ల బెల్లం పానకం గుర్తించి ధ్వంసం చేసినట్లు ఎస్ఐ కృష్ణసాగర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

డెంగ్యూతో యువతి మృతి

భైంసాటౌన్, సెప్టెంబర్ 20 : భైంసాలోని ఏపీనగర్‌కు చెందిన చంద్రె ప్రీతి(22) డెంగ్యూతో మృతి చెందింది. వివరాలకు వెళ్లితే.. ప్రీతి వారం రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతోంది. చికిత్స నిమిత్తం దవాఖానకు తీసుకెళ్లి పరీక్షలు చేయగా డెంగ్యూ నిర్ధారణ అయింది. ఆమె చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.

మహిళ అదృశ్యం

దండేపల్లి అమృత

కడెం, సెప్టెంబర్ 20 : కడెం మండలం పాతకొండుకూర్ గ్రామానికి చెందిన దండేపల్లి అమృత అదృశ్యమైనట్లు ఎస్ఐ కృష్ణసాగర్‌రెడ్డి తెలిపారు. అమృత ఆగస్టు 21వ తేదీన ఇంటి నుంచి వెళ్లిందని ఆమె ఆచూకీ కోసం చుట్టుపక్కల ఇండ్లతో పాటు బంధువుల ఇళ్లలో వెతికిన ఆచూకీ లభించలేదు. అమృత కొడుకు దండేపల్లి రాజేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వేర్వేరు కారణాలతో ముగ్గురు ఆత్మహత్య

భైంసాటౌన్, సెప్టెంబర్ 20 : భైంసా మండలం దేగాం గ్రామంలో వేర్వేరు కారణాలతో ఇద్దరు యువకులు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు భైంసారూరల్ ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. ఎస్ఐ వివరాలు ప్రకారం.. దేగాం గ్రామానికి చెందిన నరేశ్(28) కూలీ పనులు చేసుకుంటు కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఇటీవల భార్యభర్తల మధ్య మనస్పర్థాలు రావడంతో భార్య పుట్టింటికి వెళ్లిపోయింది. అప్పటి నుంచి ఒంటరిగా ఉంటూ మద్యానికి బానిసయ్యాడు. శుక్రవారం మద్యం మత్తులో ఇంట్లో ఎవరు లేని సమయంలో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతునికి భార్య, కూతురు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

అత్తారింటి వేధింపులు భరించలేక...

దేగాం గ్రామానికి చెందిన పోశెట్టి(26) కూలీ పనులు చేసుకుంటున్నాడు. భార్య, అత్తింటి వేధింపులు భరించలేక గ్రామ శివారులోని చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతునికి భార్యతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

బావిలో దూకి మహిళ ...

తలమడుగు, సెప్టెంబర్ 20: అనారోగ్యంతో జీవితంపై విరక్తి చెంది మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన శుక్రవారం మండలంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఝరి గ్రామానికి చెందిన బూరుగు సుజాత(36) పది సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతుంది. నాలుకకు క్యాన్సర్ కావడంతో గతేడాది హైదరాబాద్‌లో ఆపరేషన్ చేయించుకుంది. అయినా అనారోగ్యంతో బాధపడుతూ జీవనం కొనసాగిస్తోంది. మనస్తాపానికి గురై సుజాత శుక్రవారం తమ చేనులోని బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. గమనించిన చుట్టుపక్కల వారు కుటుంబీకులు, పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడికి చేరుకొని మృతదేహాన్ని బయటకు తీశారు. శవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని రిమ్స్ మార్చురికి తరలించారు. తండ్రి జక్కుల విఠల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అంజమ్మ తెలిపారు.

ఆర్టీసీ బస్సు, బైక్ ఢీ : ఒకరికి..

భైంసాటౌన్, సెప్టెంబర్ 20 : భైంసాలోని బోకర్ చౌరస్తా వద్ద ఆర్టీసీ బస్సు, బైక్ ఢీ కొనడంతో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల వివరాల ప్రకారం... తానూరు మండలం ఏల్వీ గ్రామానికి చెందిన రాజేశ్ తన భార్యతో కలిసి మహారాష్ట్రలోని బోకర్ నుంచి బైక్‌పై భైంసాకు వస్తున్నాడు. అదేక్రమంలో భైంసా నుంచి నాందేడ్‌కు వెళ్తున్న ఆర్టీసీ బస్సు బోకర్ చౌరస్తా వద్ద బైక్‌ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో రాజేశ్‌కు తీవ్రగాయాలయ్యాయి. గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం క్షతగాత్రుడిని భైంసా ఏరియా దవాఖానకు తరలించారు.

ద్విచక్రవాహనం చోరీ

ఎదులాపురం, సెప్టెంబర్ 20: ఆదిలాబాద్‌లోని విద్యానగర్ కాలనీలో గురువారం రాత్రి మజీద్ ఎదుట ఉంచిన ద్విచక్రవాహనం చోరీ అయినట్లు టూటౌన్ ఎస్ఐ విష్ణు ప్రకాష్ తెలిపారు. మసూద్ నగర్‌కు చెందిన శంషీర్ అలీకి చెందిన ద్విచక్రవాహనం మజీద్ ఎదుట పార్క్ చేసి ప్రార్థనల కోసం లోనికి వెళ్లాడు. తిరిగి వచ్చే సరికి ద్విచక్రవాహనం కనిపించలేదు. శుక్రవారం టూ టౌన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రేణుక సిమెంట్ నిర్వాసితులకు న్యాయం చేయాలి

ఎదులాపురం, సెప్టెంబర్ 20 : రేణుక సిమెంట్ ఫ్యాక్టరీ కోసం భూములు సేకరిస్తున్న అధికారులు భూ నిర్వాసితులు, రైతులకు మార్కెట్ ధర ప్రకారం ఎకరానికి రూ.40 లక్షలు ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యుడు లంకా రాఘవులు సీనియర్ నాయకుడు బండి దత్తాత్రి అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ రూరల్ మండలం యాపల్‌గూడ గ్రామంలో మహాసభ నిర్వహించారు. ముందుగా కుమ్రం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కెట్ ధర ప్రకారం ఎకరానికి రూ.40లక్షలు ఇచ్చి, ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. రేణుక సిమెంట్ ఫ్యాక్టరీ నిర్వాసితులకు న్యాయం చేసేవరకు పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు , గ్రామ సమస్యల పరిష్కారానికై మహాసభల్లో చర్చించి పోరాటాలకు ప్రణాళిక రూపొందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు అన్నమొల్ల కిరణ్, నాయకులు స్వామి, ఆశన్న, గంగారెడ్డి, సంతోష్ పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల భవనం పరిశీలన

ముథోల్, సెప్టెంబర్ 20 : ముథోల్‌లో నూతనంగా ప్రారంభం కానున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాలను శుక్రవారం ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కర్రోల్ల బుచ్చయ్య పరిశీలించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు భవనాన్ని ఆధీనంలోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ కళాశాల ప్రారంభానికి సంబంధించి తదుపరి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ భీమ్ రావ్, గుంత సుధాకర్, డాక్టర్ ఓం ప్రకాశ్, బీడీసీ అధ్యక్షుడు గుంజల నారాయణ, నాయకులు పాల్గొన్నారు.

దస్తురాబాద్ ఎస్ఐగా శంకర్

దస్తురాబాద్, సెప్టెంబర్ 20 : దస్తురాబాద్ పోలీస్ స్టేషన్‌లో నూతన ఎస్ఐగా శంకర్ శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. పెంబి ఎస్ఐగా విధులు నిర్వహించిన శంకర్ బదిలీపై ఇక్కడికి వచ్చారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో జిల్లా క్రీడాకారుల ప్రతిభ

ఎదులాపురం, సెప్టెంబర్ 20: హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం స్పోర్ట్స్ స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ఆదిలాబాద్ జిల్లా క్రీడాకారులు ప్రతిభ కనబరిచారు. ఆయా విభాగాల్లో రాథోడ్ కార్తీక్, హెచ్‌కే నగేశ్, కే అశ్విని గోల్డ్ మెడల్స్ సాధించగా, రాథోడ్ వంశీ, రాథోడ్ విక్రమ్, పెందూర్ సతీశ్, జాకెట్ కాంస్య పతకాలను సాధించినట్లు అథ్లెటిక్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రాజేశ్ తెలిపారు. విజేతలతో పాటు కోచ్, మేనేజర్లకు పలువురు అభినందనలు తెలిపారు. ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌లో జిల్లాకు ద్వితీయ స్థానం లభించింది.

విజయవంతం చేయాలి

ఇచ్చోడ, సెప్టెంబర్ 20: గురుకుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 28వ తేదీన నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీఎస్ యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి వరగంటి అశోక్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. గురుకుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం మూడంచెల పోరాట కార్యాచరణ రూపొందించడం జరిగిందన్నారు. ఈ నెల 23, 24వ తేదీల్లో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలకు మెమోరండం ఇచ్చే కార్యక్రమం, 28న చలో హైదరాబాద్ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఉపాధ్యాయులు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ మండలాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం శ్యాంసుందర్, చందా విఠల్, మండల కమిటీ సభ్యులు జ్ఞానోబా, మల్లేశ్, అఖిల్ పాల్గొన్నారు.

ఆసరాకు మొండి చెయ్యి

తాంసి, సెప్టెంబర్ 20 : పాలోడి గ్రామానికి చెందిన పలువురు వృద్ధులకు ఆసరా పింఛన్ అందడం లేదని బీఆర్ఎస్ నాయకులు, మాజీ వైస్‌ఎంపీపీ ముచ్చ రేఖ రఘు అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్‌లోని డీఆర్డీఏ అధికారులను కలిసి సమస్యను వివరించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వంలో పింఛన్ మంజూరైనప్పటికీ కాంగ్రెస్ సర్కార్‌లో వారికి మొండి చెయ్యి చూపిస్తూ పింఛన్ ఇవ్వడం లేదని ఆరోపించారు. అన్ని గ్రామాల్లో ఆసరా పింఛన్‌దారులకు సకాలంలో పింఛన్ అందక ఎదురూ చూస్తున్నారని వెల్లడించారు. వెంటనే ప్రభుత్వం పింఛన్ అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పాలోడి గ్రామస్తులు ఆశన్న, లింగన్న, గంగారాం, జీవన్ రెడ్డి, ఆశన్న, అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

వీధి కుక్క దాడిలో ఆరుగురికి గాయాలు

ఎదులాపురం, సెప్టెంబర్ 20 : ఆదిలాబాద్‌లోని గాంధీనగర్‌లో ఆరుగురిపై వీధి కుక్క దాడి చేసింది. వారికి తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం రిమ్స్‌కు తరలించారు. గాయపడిన వారిలో చిన్నారులు, మహిళలు ఉన్నారు.

ఆదిలాబాద్ రిమ్స్‌లో కలెక్టర్ అత్తయ్యకు శస్త్ర చికిత్స

ఎదులాపురం, సెప్టెంబర్ 20 : ప్రభుత్వ దవాఖానలకు పేదలే వెళ్తారని, సరైన వైద్యం అందదనే అభిప్రాయం పలువురిలో నెలకొంది. ఈ క్రమంలో ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా సర్కారు దవాఖానల్లో నాణ్యమైన వైద్య సేవలు అందుతాయని ప్రజలకు చెప్పడమే కాదు తన అత్తయ్యకు శస్త్రచికిత్స చేయించి చూపారు. ఆయన అత్తయ్య బీనా పంత్(63) కొన్నాళ్లుగా మూత్రపిండాల్లో సమస్యతో బాధపడుతున్నది. గురువారం ఆమెను ఆదిలాబాద్ సూపర్ స్పెషాలిటీ దవాఖానకు తీసుకురాగా రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాథోడ్ జై సింగ్ ఆధ్వర్యంలో యూరాలజీ వైద్యులు కార్తీక్ పరీక్షలు చేసి పైలోనెఫ్రిటిస్ డ్యూ టు అబ్జెక్షన్ సమస్యగా గుర్తించారు. వెంటనే లెఫ్ట్ రిట్రోగ్రేడ్ పైలోగ్రాంప్లస్ డీజే స్టెంటింగ్ శస్త్రచికిత్స చేశారు. ఆమె కోలుకుంటున్నట్లు వైద్యులు పేర్కొన్నారు. బీనా పంత్ కూతురు, కలెక్టర్ రాజర్షి షా భార్య నితిక పంత్ ఐపీఎస్ అధికారి కాగా ఆదిలాబాద్ రెండో బెటాలియన్ కమాండెంట్‌గా ఉన్నారు.

తోటి ఉద్యోగిని కాపాడిన కానిస్టేబుళ్లు

ఎదులాపురం,సెప్టెంబర్ 20 : ఆదిలాబాద్ జిల్లా కోర్టు ఆవరణలో విధులు నిర్వహిస్తున్న ఏఆర్ హెడ్‌కానిస్టేబుల్ భీముడికి ఫిట్స్ వచ్చి కిందపడిపోయాడు. సుమారు 20 నిమిషాలు పాటు అక్కడే పడి ఉన్నాడు. ఈ సమయంలో అటువైపు వెళ్తున్న సీసీఎస్ హెడ్‌కానిస్టేబుల్ గంగారెడ్డి, ఐటీ కోర్ కానిస్టేబుల్ మజీద్‌లు వన్‌టౌన్ వాహనంలో కానిస్టేబుల్ సుధాకర్, రాజేశ్‌లు రిమ్స్‌కు తరలించారు. చికిత్స చేసిన వైద్యులు భీముడుకి ఎలాంటి ప్రమాదం లేదని తెలిపారు.

జిల్లా స్థాయి విజ్ఞాన మేళా

భైంసాటౌన్, సెప్టెంబర్ 20 : భైంసాలోని శ్రీ సరస్వతి శిశు మందిరంలో శుక్రవారం జిల్లా స్థాయి విజ్ఞాన మేళా నిర్వహించారు. కార్యక్రమంలో దామోదర్, పురస్తు గోపాల్, సురేశ్, రమేశ్ మాశెట్టివార్, శివ కుమార్, కాశీనాథ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నడింపల్లె గ్రామ అభివృద్ధి కమిటీ ఎన్నిక

ఖానాపూర్ రూరల్, సెప్టెంబర్ 20: ఖానాపూర్ మండలం గోసంపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని నడింపల్లె గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా దాసరి పోషమల్లును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా లక్ష్మీరాజంతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కొక్కుల శేఖర్, గంగ నర్సయ్య, కొడిమ్యాల మల్లయ్య, వెంకటేశ్ గౌడ్, మల్లేశ్, మాచర్ల నారాయణలు పాల్గొన్నారు.

ఉపాధి హామీతోనే రైతులకు లబ్ధి

దస్తురాబాద్, సెప్టెంబర్ 20 : ఉపాధి హామీ పథకంతోనే రైతులకు లబ్ధి చేకూరుతుందని డీఆర్డీవో విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం దస్తురాబాద్‌లోని రైతు వేదికలో ఉపాధి హామీ పథకానికి సంబంధించిన 2022–23 3వ విడుత సామాజిక తనిఖీ ప్రజావేదికను నిర్వహించారు. సామాజిక తనిఖీలో భాగంగా డీఆర్పీలు ప్రగతి నివేదికలను చదవి వినిపించారు. కాగా మాస్టర్లలో దిద్దుబాట్లు ఉన్నట్లు, కూలీలు సంతకాలు చేయకున్నా డబ్బులు చెల్లింపులు, జాబ్ కార్డులను అప్‌డేట్ చేయలేదని, ఏడు రకాల రిజిస్టర్లలో వివరాలు నమోదు చేయలేదని, ఎంపీడీవో సంతకాలు లేవని గుర్తించినట్లు, తదితర వాటిని డీఆర్పీలు తెలిపారు. డీఆర్డీవో మాట్లాడుతూ మొత్తం 26,690 రూపాయాలను రికవరీకి ఆదేశించినట్లు తెలిపారు. అలాగే అటవీ శాఖ పరిధిలో జరిగిన పనులలో అక్రమాలు జరిగాయని, దాదాపు రూ. 2 లక్షల వరకు అవకతవకలు జరగాయని వెల్లడించారు. కార్యక్రమంలో హెచ్‌ఆర్ ఏ సుధాకర్, డీవీవో లక్ష్మయ్య, ఎంపీడీవోలు రమేశ్, విజయ భాస్కర్ రెడ్డి, ఎంపీవో రమేశ్ రెడ్డి, ఏపీవో రవిప్రసాద్, ఏపీఎం గంగాధర్, సీఆర్పీ సురేందర్‌బాబు, పంచాయతీ కార్యదర్శులు, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఆర్టీసీ మర్యాద దినోత్సవం

నిర్మల్ అర్బన్/భైంసాటౌన్, సెప్టెంబర్ 20 : నిర్మల్, భైంసా ఆర్టీసీ ఆధ్వర్యంలో శుక్రవారం మర్యాద దినోత్సవాన్ని నిర్వహించారు. డీఎం ప్రతిమా రెడ్డి, డిపో అసిస్టెంట మేనేజర్ శ్రీలత, ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు బస్సుల్లో ప్రయాణిస్తున్న వారికి పువ్వులను అందజేశారు. కార్యక్రమాల్లో అసిస్టెంట్ మేనేజర్ రాజశేఖర్, కంట్రోలర్ భీమయ్య, ఎంసీ శేఖర్ పాల్గొన్నారు.

ప్రయాణికులకు సన్మానం

ఎదులాపురం, సెప్టెంబర్ 20 : ప్రయాణికులపై డ్రైవర్లు, కండక్టర్లు మర్యాదపూర్వకంగా మెలుగుతూ వారిని సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని ఆర్టీసీ ఆర్ఎం సోలోమాన్ సూచించారు. ఆర్టీసీ డే సందర్భంగా శుక్రవారం ఆదిలాబాద్‌లోని ప్రయాణ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఆర్టీసీ బస్సుల్లో రెగ్యులర్‌గా ప్రయాణం చేస్తున్న ముగ్గురు ప్రయాణికులను శాలువాలతో సత్కరించి అభినందించారు. అనంతరం ప్రయాణికులకు పువ్వులు, కీచైన్లను అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ఎం ప్రవీణ్, డీఎం కల్పన పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు మల్లీశ్వరి ఎంపిక

నిర్మల్ అర్బన్, సెప్టెంబర్ 20 : నిర్మల్‌లోని అర్బన్ కేజీబీవీలో తొమ్మిదో తరగతి చదువుతున్న మల్లీశ్వరి జాతీయ స్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు స్పెషల్ ఆఫీసర్ సుజాత తెలిపారు. ఇటీవల నిర్మల్‌లోని ఎన్‌టీఆర్ మినీ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబర్చడంతో త్వరలో పంజాబ్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీలో ఆమె పాల్గొననుంది. మల్లీశ్వరిని పీఈటీ సుమలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ ఎంపిక పోటీలు

నిర్మల్ చైన్‌గేట్, సెప్టెంబర్ 20 : క్రీడలు కీర్తి ప్రతిష్టలు ఇనుమడింపజేస్తాయని మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ అన్నారు. నిర్మల్ లోని క్లబ్ ఇండోర్ స్టేడియంలో ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో బ్యాడ్మింటన్ అండర్–14, 17 బాలబాలికల జిల్లా స్థాయి ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో బ్యాడ్మింటన్ అసోసియేషన్ చైర్మన్ అమెడ కిషన్, అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు, కోశాధికారి అశోక్‌కుమార్, ఎస్జీఎఫ్ సెక్రటరీ రవీందర్ గౌడ్, పేట సెక్రటరీ భోజన్న, భూమన్న, సాఫ్ట్‌బాల్ సెక్రటరీ అన్నపూర్ణ, నెట్‌బాల్ సెక్రటరీ జమున, అంబాజీ, క్రీడాకారులు పాల్గొన్నారు.

గౌతమ బుద్ధుడు చూపిన మార్గంలో నడవాలి

ఇంద్రవెల్లి, సెప్టెంబర్ 20: గౌతమ బుద్ధుడు చూపిన శాంతి మార్గంలోనే అందరూ నడవాలని బౌద్ధ భిక్షువు పూజ్యభంతేజీ జీవక్ అన్నారు. శుక్రవారం ఇంద్రవెల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రభుద్ధనగర్ బుద్ధవిహార్‌లో బౌద్ధ వర్షవాస్ దివస్‌లో భాగంగా బౌద్ధ భిక్షువు పూజ్యభంతేజీ జీవక్ ప్రవచనాలను బోధించారు. ముందుగా బౌద్ధ ఉపాసకులు, ఉపాసికిలు బుద్ధుడు, అంబేద్కర్ చిత్రపటాల వద్ద నివాళులర్పించి వందనాను స్వీకరించారు. కార్యక్రమంలో అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల కమిటీ అధ్యక్షుడు సోన్‌కాంబ్లే మనోహర్, దళిత సంఘాల నాయకులు మస్కే రాజ్‌వర్ధన్, సోన్ కాంబ్లే గోపీనాథ్, సంతోష్, దయానంద్, శివాజీ పాల్గొన్నారు.